Regd. No. B/NL 18

ఏడుప్రతి 40 పైసలు

శుక్రవారం 9-5-75

ఆహ్వానము

వివాహ ఆహ్వాన పత్రికలకు
అందమైన అచ్చుపనులకు
మా
ఆహ్వానము
సారథి ప్రింటర్సు
జమీన్‌రైతు సమీపం
నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుంగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 19

A Superb Range of
Sarees
Shirtings
Suitings
&
Dress Material

Modern Stores
PHONE 421
Trunk Road - Nellore

# సంజీవరెడ్డికి సమయానికి దొరికింది జె. పి. ఉద్యమం!

( మా హైదరాబాదు విలేఖరి )

సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగించుకొని పొలిమేర దాటివెళ్ళారు. ముఖ్యంగా జంట నగరాలలో అనుకున్నంత హెచ్చుగా జనాన్ని ఆకర్షించలేకపోయింది ఆయన పర్యటన. ఆమాత్రం జయప్రదంగానైనా సాగడానికి కారణం - జనసంఘం వెరో క్షంగా అధికారికంగా పూనుకొన్నది కనుకనే.

ఆంధ్రప్రదేశ్‌లో 'సంపూర్ణ విప్లవా'నికి ఉద్ఘాటనలు కాంగ్రెసువారికికూడా ఆమోదయోగ్యమయ్యాయి. ఎందుకంటే ఆచరణసాధ్యాలు కావుగనుక! విశాఖ పట్టణంలో విద్యార్థులు ఆయనకు నిజం చెప్పి మనస్సు నొప్పించారు. వరకట్నాలను బహిష్కరించమంటే తల్లిదండ్రులు ఆడపిల్లల పెళ్ళిళ్ళకు కట్నాలకోసం వరకట్నాలు పుచ్చుకుంటున్నామన్నారు. ఇంకొక అడుగు ముందుకు వెళ్ళివుంటే స్వకులంలో చేసుకోడానికేకదా యీ వరకట్నాలు; అందుకని పరిష్కారమార్గంగా కులాంతర వివాహాలు చేసుకోమంటే నిర్మాణాత్మకమయిన ఉద్బోధను చేసి ఉండేవాడు జె. పి.



గౌరవంగా పునఃప్రవేశానికి మంచివేదిక దొరికింది!

కాని విశాఖ విద్యార్థులు చెప్పిన విషయాలు దేశంలో చాలామంది అభిప్రాయాలకు దర్పణమయ్యాయి. ప్రగతి నిరోధకత్వం అస్తిపాస్తులలోకాక దృక్పథంలో ఉంటుందని వేనోళ్ళ రుజువయింది. పాలకపక్షం చేసేవానిని విమర్శించడమే ప్రగతి సూచన అయింది యువతరంలో. కలవారికి జంట గెలిచి రవ్వ గెలవడమనేది తెలియని విషయం. వరకట్నాలు, భోగభాగ్యాలు వారికుండాలి; వారి హోదాలు చెక్కుచెదరకూడదు; సర్వేజనాః సుఖినో భవన్తు అని ధర్మపన్నాలు వల్లెవేస్తుండాలి!

ఒకవిషయంలో జయప్రకాశ్ పర్యటన జయప్రదమైంది. ఇన్నాళ్ళా చూకలామనే వారు పెద్దగా నిలచున్నారు; అనుకోకుండా సంజీవరెడ్డి వంటివారు బంధుత్వం కలుపుకున్నారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో పదిమంది ముందూ సంజీవరెడ్డి జయప్రకాశ్‌కు అతివినయంగా నమస్కరించి, అంజలిఘటించారు. పూర్వం ప్రకాశంగారి విషయంలో ఆయన ఇదేటెక్నిక్ చూపారు. రాజకీయంగా జెపి ఒక దోరణి అవలంబించేవరకు దక్షిణాదిన పాతకాంగ్రెసు నాయకులు తియ్యని కబుర్లతోనే కాలంవెళ్ళబుచ్చే పద్ధతి ఆయన వ్యవహారంలో కనపడుతూంది. "సంపూర్ణ విప్లవం" ఇత్యాది

—తరువాత 7 వ పేజీలో

పినాకినిలో
కొత్త ఆకర్షణలు

వచ్చి చూడండి కొత్త
కౌంటర్లు మిమ్మల్ని
పలకరిస్తాయి
పులకరిస్తాయి.

వారంక్రితంనాటికీ
నేటికీ
పినాకిని సూపర్ మార్కెట్లో
ఎన్ని కొత్తమార్పులు, ఎన్ని
కొత్త ఆకర్షణలనుకున్నారు!

— పినాకిని కుటుంబం

(6 వ పేజీ చూడండి)

శ్రీ పెంచల నరసింహస్వామివారి దేవస్థానం

పెంచలకోన (రాపూరు తాలూకా - నెల్లూరు జిల్లా)

ఆహ్వానము

తే 21-5-75 ది నుండి తే 25-5-75 ది వరకు
బ్రహ్మోత్సవములు జరుగును.

తే 23-5-75 ది శుక్రవారం : నృశింహజయంతి, గరుడసేవ.
తే 24-5-75 ది శనివారం : ఉదయం కళ్యాణము.

కాన భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

ఇట్లు భక్తజనవిధేయులు : ఆర్. రాఘవరెడ్డి, బి. ఏ. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ధర్మకర్తృత్వమండలి

1. శ్రీ డేగా నరసింహారెడ్డి బి. ఎస్‌సి, 2. శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడు ఎం. ఎల్. ఎ.
3. శ్రీ కలిపె ఇందుమౌళేశ్వరరావు, 4. సోమిశెట్టి నరసింహంగుప్త, 5. శ్రీ పేరమాసునేని రాఘవేంద్రరావు
6. పేరిగ రామకృష్ణయ్య ఎం. ఎ. 7. శ్రీ బొల్లు పాండురంగయ్య.

ప్రత్యేక విద్యుద్దీపాలంకరణ, పుష్కలంగా మంచినీటి వసతి, నెల్లూరు ఆనందభవన్ భోజనహోటల్, ఈ సంవత్సరం ప్రత్యేకతలు.

## శ్రీహరికోట పత్రికాగోష్ఠి

# ఆర్యభట-

# రష్యాకు మనకు మధ్య వీడని స్నేహబంధం

'భారత రోదసీ పరిశోధనా సంస్థాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్. ధావన్ 29 తేదీ ఉదయం శ్రీహరికోటకు వేంచేస్తున్నాడు, రండి హో'- అని పత్రికలవాళ్ళను టెలిఫోన్లో కేకేసిం 'షార్' కేంద్రీయులు. ముగ్గురు నెల్లూరు పాత్రికేయులం ఆదరాబాదరా బస్సుల్లో రైళ్ళలోపడి ఉదయాని

**మా ప్రత్యేక విలేఖరి**

కంతా సూళ్ళూరు పేట చేరుకున్నాం; అక్కణ్ణుంచొక వ్యాన్లో మమ్మల్ని శ్రీహరికోట చేరవేశారు. అప్పటికే మద్రాసు నుంచి 45 మంది పాత్రికేయుల్ని షార్ వారి ప్రత్యేక వాహనంలో సకల రాజ మర్యాదల్తో శ్రీహరికోటకు దిగుమతి చేస్తున్నారు. ఒక తెలుగు దినపత్రిక విలేఖరి విజయవాడ నుంచి మద్రాసుచేరి, అక్కడ వచ్చేబెడి స్పెషల్‌బస్సు పట్టుకుని శ్రీహరికోట చేరగల్గాడు 'శ్రీహరికోట ఆంధ్రదేశంలోనేకదా ఉంది? మరి మన పట్ల వీళ్ళకింత చిన్నచూపు. మద్రాసీయుల మీద అంత మోజా ఎందుకండీ?'- అని వాపోయాడావిలేఖరి.

తొలి భారతీయ ఉపగ్రహం వంటి బృహద్విషయాన్ని ఈ స్వల్ప ఉపోద్ఘాతంతో ప్రారంభిస్తున్నందుకు పాఠకులు మన్నించాలి. ఎంతైనా సొంతగోడు కొంత వెళ్ళబోసుకోవాలికదా!

మేము శ్రీహరికోటలో అడుగు పెట్టే సరికి 'ఆర్యభట' మాతలమీదనే, గంటకు 35 వేల కి.మీ. వేగంతో, దూసుకపోయిందట; లైబ్రరీహాలనబడే చిన్న ఏర్‌కండిషన్డ్ గదిలో జరిగిన పత్రికావిలేఖరుల సమావేశానికి వస్తూనే ప్రొఫెసర్ ధావన్‌చెప్పారు. ఆ సమావేశంలో ధావన్‌కు కుడియెడమలుగా శ్రీహరికోట ప్రాజెక్టు ఇంజనీరు డాక్టర్ వై. జనార్దనరావు, స్యాటిలైట్ ప్రాజెక్టు డైరెక్టరు ప్రొఫెసర్ యు. ఆర్. రావు ఆసీనులయ్యారు. ఈ 'శాస్త్ర త్రయం' హెచ్చుతక్కువ గంటన్నరసేపు ఆర్యభట పుట్టుపూర్వోత్తరాలు, కథాకమామిషు మాకు వివరించారు.

ఆనాటి ఉదయం 9-23 గంటకు శ్రీహరికోటమీదుగా 49 వ సారి వెళ్ళిందట మన ఆర్యభట అప్పటికి 148 సార్లు భూప్రదక్షిణం చేసి, దాదాపు 60 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిందట. (6 తేదీ సమాచారాన్నిబట్టి, 18 రోజుల్లో 230 భూప్రదక్షిణలు చేసింది, 70 సార్లు శ్రీహరికోటమీదుగా వెళ్ళింది. అంటే కనీసం కోటి కి.మీ. లైనా ప్రయాణించి వుంటుందేమో!)

ఏప్రిల్ 19 తేదీ రష్యాలోని ఒకానొక రాకెట్ కేంద్రంనుంచి ప్రయోగింపబడిన ఆర్యభట పదిరోజుల్లో ఇటు మనకూ, అటు రష్యాకు అందజేసిన సమాచారాన్ని టేప్ రికార్డుచేసి వినడానికి నలభై గంటలైనా పట్టుందని ధావన్ అన్నారు. ఆ సమాచారాన్నంతట్నీ టైప్ చేస్తే, అది ఐదడుగుల ఎత్తున పేర్చుకుంటుందట! దానిమీద ప్రాథమిక విశ్లేషణ జరుగుతూందని, మరొక మూడు వారాల్లో పూర్తికాగలదని, ఇంకాస్త వివరణాత్మకంగా పరిశీలించడానికి రెండు నెలలైనా పడుతుందని, సమగ్ర పరిశీలనకు ఇంకా కొంత వ్యవధి కావల్సివుంటుందని ఆయనన్నారు.

'ఇప్పటివరకు ఆర్యభట బాగా ఆరోగ్యంగానే వుందని శాస్త్రజ్ఞులు కంటికి రెప్పగా పరిశీలిస్తున్నారు. ఉపగ్రహంలోని అన్ని అంగాలూ సక్రమంగానే పనిచేస్తున్నాయి' అన్నారు ధావన్ తృప్తికరంగా.

భూమికి 598 కి.మీ. ఎత్తులో పరిభ్రమిస్తున్న ఆర్యభట ఆరు నెలలదాకా పని చెయ్యగలదని మొదట ఊహించారుగాని, ప్రస్తుత పరిస్థితులనుబట్టి అంతకంటే ఎక్కువకాలం పనిచేస్తుందని అనుకుంటున్నారు. ఆ తర్వాతకూడా ఆర్యభట దాదాపు రెండున్నరేళ్ళపాటు రోదసిలోనే వుంటుంది; ఐతే దానికి 'వర్కింగ్ లైఫ్' మాత్రం వుండదట.

సాధారణంగా ఉపగ్రహాలు పంపే సమాచారాన్ని అవగాహన చేసుకోడానికి ఏళ్ళుపూళ్ళు పడ్తుందట. 1965లో ప్రయోగింపబడ్డ రాకెట్ అందించిన సమాచారం ఇంకా పరిశోధనలోనే ఉందట. కాబట్టి ఇప్పటికిప్పుడే 'ఆర్యభట' ఏమిచెప్తూంది?'- అని అడిగితే ఇదమిత్థంగా సమాధానావ్వలేమన్నారు. 'ఇదొక ప్రయోగదశ.

—తరువాయి 8 వ పేజీలో

## డాక్టర్ జి. కె. రెడ్డి



3 తేదీ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, విఖ్యాత జర్నలిస్టు, 'హిందూ' పత్రిక ఢిల్లీ రాజకీయ విలేఖరి, నెల్లూరీయుడు శ్రీ జి. కె. రెడ్డిని 'డాక్టర్ ఆఫ్ లెటర్స్' గౌరవ పట్టంతో సత్కరించింది. గవర్నర్-ఛాన్సలర్ ఆర్. ఎస్. ఓబుల్‌రెడ్డిగారినుండి పట్టాను స్వీకరిస్తున్న జి. కె. రెడ్డిని (ఎడమవైపు) చిత్రంలో చూడవచ్చు

## ఆదర్శోపాధ్యాయుడు



ఆదర్శోపాధ్యాయుడుగా రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్‌చే ఏప్రెల్ 27తేది సన్మానం పొందుతున్న- కోవూరుసమితి బొడ్డువారిపాలెం టీచరు ఆక్కిసెట్టి శ్రీరాములు. నెల్లూరుజిల్లాలో జాతీయ అవార్డు గ్రహీతల్లో శ్రీరాములు ఆరవవాడు.


జమీన్‌రైతు

**ప్రకటనదార్లకు విజ్ఞప్తి**

25-4 75 సంచిక నుండి ప్రభుత్వం అనుమతించిన ప్రకారం ప్రకటన చార్జీలకు 30% సర్‌చార్జి కలపబడును. పత్రికానిర్వహణ వ్యయం మితిమీరి పెరిగిన కారణంగా ఈ పెంపకం అనివార్యమవుతున్నది. మా ప్రకటనదార్లు సానుభూతితో గమనించాలని కోరుతున్నాము.

—మేనేజరు


## ఆచార్య వెంకటరంగయ్య జాబు

# మొదటి జిల్లాకాన్ఫరెన్స్‌లో భూస్వాములదే పైచేయి!

ఈ శతాబ్దపు తొలి సంధ్యాసమయంలో నెల్లూరుజిల్లాలో కల్గిన రాజకీయ సామాజిక స్పృహ, డెబ్బయ్యేళ్ళనాటి జిల్లా స్థితిగతులు, సామూహిక సమస్యలు వగైరాలను స్థూలంగా దర్శించుకుందామనే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ శీర్షికకు అడుగడుగునా ఆటంకాలు, అవరోధాలు ఎదురయ్యాయి. 1909 నవంబరు 20, 21 తేదీల్లో నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని ఐరసాల రైసుమిల్లులో దివాన్ బహదూర్ కంచి కృష్ణస్వామిరావుపంతులు అధ్యక్షతన జరిగిన మొట్టమొదటి జిల్లా కాన్ఫరెన్సును గురించిమాత్రం కూలంకషంగానే దర్శించుకున్నాం - లోగడ. ఆ తర్వాత అర్ధాంతరంగా ఈ శీర్షికకు తిలోదకాలివ్వాల్సివచ్చింది.

ఇన్నాళ్ళ తర్వాత, ఈ చారిత్రకాంశాల చర్చను పునరుద్ధరించడానికి ప్రబలకారణం, ఉత్తేజం - గురుదేవులు ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారి జాబు చదవండి-

**70 ఏళ్లనాటిమాట**

గోపాలకృష్ణ

......మీరు 'జమీన్‌రైతు'లో గత కొన్ని వారాలుగా ప్రకటిస్తున్న చారిత్రక గాథలు గురించిన వ్యాసాలను చదివి, వాటికే ఆకర్షింపబడినాను. దేశచరిత్ర యొక్క

—తరువాయి 11 వ పేజీలో


**తే 30-5-75 దిన**

కాశి, గయ, నేపాలు, బదరి, కేదార్, కాశ్మీర్, ద్వారకలు

**—సంపూర్ణ ఉత్తరదేశ యాత్రలు—**

65 రోజులు నెల్లూరునుండి స్లీపరుకోచ్‌లో ప్రయాణము

వేళకు నిద్ర, శుచి రుచిగల భోజనమే మా ప్రత్యేకత.

భోజనముతో టిక్కెట్టు 1-కి 2 వ తరగతి స్లీపరుబర్తు రూ 1275-00 లు

భోజనముతో టిక్కెట్టు 1-కి 2 వ తరగతి జనతా రూ 1100-00 లు

యాత్రీకులకొరకు డాక్టరు బండిలోనే ప్రయాణము చేయును.

కొద్ది బర్తులు మాత్రమే- నేడే మాతో సంప్రదించండి.

వివరములకు

ఆర్గనైజరు : ఎ. రాజసింహ

**శ్రీ రాజగోపాల్ ట్రావెల్ సర్వీసు**

మూలపేట - నెల్లూరు-3



**ఇండియన్ మెడిసిన్ సేల్స్‌హౌస్ అండ్**

**ఇండియన్ మెడిసిన్ ఇండస్ట్రీస్ - విజయవాడ**

మాచే తయారుచేయబడుచున్న నెర్విటాల్, రోజాపువ్వ లేహ్యం, సరస, మరియు ఇతర ఆయుర్వేద ఔషధములు, ఇంజక్షనులకు స్టాకిస్టులుగా ఈ దిగువవారిని నియమించినాము.

నెల్లూరు : ది ఆర్యన్ మెడికల్ స్టోర్సు - ట్రంకురోడ్డు.

గూడూరు: లాల్ మెడికల్ స్టోర్సు - బజారువీధి.

# నెల్లూరు పోటాపోటీలు-

## ఒకరు మంత్రికి ఏనుగుచేత మాలవేయిస్తే, ఇంకొకరు స్పీకరును ఏనుగే ఎక్కించారు!

పదవి ఏదైతేనేమి, ఎంతదైతేనేమి, దాన్ని వుపయోగపెట్టుకోవడంలో, దాన్ని రాజకీయ లాభంగా మార్చుకోవడంలోనే వుంది మేధాతనమంతా. ఇందులో మేగోరె మహా ప్రజ్ఞాశాలి అని చెప్పక తప్పదు. ఈ మంత్ర తంత్ర విద్యలో ఆయన మహా మాంత్రికుడని వొప్పుకొని తీరాలి!

ప్రాంతీయ అభివృద్ధి మండలి అధ్యక్షుడుగావున్నా, స్పీకరుగావున్నా శ్రీ రేబాల దశరథరామరెడ్డిని వినియోగించుకొని, జిల్లాలో పెద్దసందడే కల్గిస్తున్నాడు మేగోరె. తన వర్గానికి మంత్రిత్వం లేనిలోటును కన పడనివ్వకుండడమేకాదు, మంత్రిత్వానికి మించిన ఆర్భాటాన్ని కల్గించడమే విశేషం!

> పునాదులు,
> ప్రదర్శనలు-
> సభలు
> సన్మానాలు

శాసనసభ సమావేశాలు అయిపోయినప్పటి నుండి ఆయన ఆర్. డి. ఆర్. ను వదలి పెట్టలేదు; పూపిరి తిరగని కార్యక్రమాలతో పెద్ద ప్రదర్శనాన్నే యిస్తున్నాడు. ఎండా కాలంలో వస్తే ఏ వూటీకో బెంగుళూరుకో శైత్యోపచారాలకు పోయే శ్రీ దశరథరామ రెడ్డి, స్వంతనియోజకవర్గంలో తిరగడానికి కూడా బద్ధగించే శ్రీ దశరథరామరెడ్డి, విరామం లేకుండా పర్యటిస్తున్నాడంటే, కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడంటే, ఆనం వ్యతిరేక వర్గానికి పూపురివ్వడానికి వుపయోగపడుతున్నాడంటే, అది మేగోరె ప్రభావంవల్లనేననుకోవాలి!

గతవారంలో ఆర్. డి. ఆర్. బుచ్చి, గూడూరు సమితి కార్యక్రమాల్లోనేకాకుండా నెల్లూరు టవున్ కార్యక్రమాల్లోకూడా

—కొరవ 7 వ పేజీలో



4 వేది స్పీకరు శ్రీ దశరథరామరెడ్డిని 'సింహపురి మిత్ర మండలి' వారు ఏనుగునెక్కించి వుత్సవం గావించారు. నిరాధారంగా ఆసీనుడు కావలసి వచ్చినా పడకుండా గట్టిగనే పట్టుకున్నారు ఆర్. డి ఆర్.!

# మాటకచేరి

## ఆర్యభట, ఆర్యభట్ట- ఏది సరైనమాట?

తొలి భారతీయ ఉపగ్రహానికి, ఎవరు పెట్టారోగాని, దానికి తీపేరే నిర్ణయించారు-'ఆర్యభట' అని. ఐతే ఈ పేరు మీద ఇటీవల సంస్కృత పండితుల్లో కొంత తర్జనభర్జన జరుగుతూ ది; పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'ఆర్యభట' అనడం తప్పు, 'ఆర్యభట్ట' అనాలంటున్నారు'. కొందరు. కాదని మరికొందరు-దిద్దుతున్నారు. ఆమధ్య 'హిందూ'పత్రికలో ఎవరో ఒకాయనొక లేఖరాశాడు-'భట' అంటే సేవకుడుగనుక, 'భట్ట' అని వుండాలంటూ.

ఆ తకరారులోకి వెళ్ళేముందు, అసలెవరీ ఆర్యభటుడు, ఏమాతనికథ?- అన్నది కొంత ముచ్చటించుకుందాం.

వరాహమిహిరుని 'పంచసిద్ధాంతిక'లో పేర్కొనబడిన తొలి భారతీయ ఖగోళ శాస్త్రజ్ఞుల్లో అతిముఖ్యుడు ఈ ఆర్యభటుడు. మిగతా శాస్త్రజ్ఞుల పేర్లు మినహా, రచనలేవీ మనకు లభ్యం కాకపోవడంవల్ల, ఆర్యభటుని 'ఆర్యభటీయు', 'దశగీతికా సూత్ర', 'ఆర్యాష్టశత' మాత్రమే వెలుగులోకి రావడంచేత, ప్రప్రథమ భారతీయ ఖగోళశాస్త్రజ్ఞుడుగా ఇతడే గుర్తింపబడుతున్నాడు.

ఆర్యభట క్రీ. శ. 476 లో కుసుమపుర-లేదా పాటలీపుత్ర-లో జన్మించా

**గోపి**

డని తెలుస్తూంది. గణితశాస్త్రాన్నొక ప్రత్యేక విభాగంగా పరిగణించి విశ్లేషించిన మొట్టమొదటి శాస్త్రజ్ఞానితడే. అంతేకాదు, భూమి ఒక గోళమని, అది తన ఇరుసు మీద పరిభ్రమిస్తుంటుందని;

— కొరవ 11 వ పేజీలో

# రాపూరు సమితిలో ఆందోళన కల్గిస్తున్న మంచినీటి కొరత!

రాపూరు సమితిలోని పరిస్థితులను సర్వోదయ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆదినారాయణ రెడ్డి ఇట్లా వ్రాస్తున్నారు-


నాలుగు సంవత్సరాలుగా వర్షంలేని

**జిల్లావార్తలు**

కారణంగా మాగాణిపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రైతులు, కూలీలుకూడా తిండి గింజలకు కటకటలాడుతున్నారు. పశుగ్రాసానికికూడా యిబ్బందిగావుంది. ఆహార ధాన్యాలు సరసమైన ధరలకు దొరకడం లేదు. చౌకడిపోలు సరఫరా అయ్యే బియ్యం నెలలో ఒక్క దినానికికూడా చాలవు. వాటికి తగినంతగా సరఫరా చెయ్యనిదే ప్రజలు దురవస్థల పాల్గావలసి వస్తుంది.

ఇప్పటికే వీరంపల్లి, బిరదవోలు, చెర్లోపల్లి, ఊటుకూరు, దాడిశెట్టిపల్లి, పాలూరు హరిజనవాడ, నాయునపల్లి, కొండుపాళెం, బ్రాహ్మణపల్లి, పార్లపల్లి, తూర్పుపూ త్ల, అనంతవడుగు, రాజుపాళెం, వెలిగోను, రాజవోలుపాడు, కళ్యాణపురం, గ్రద్ద

—కొరవ 12 వ పేజీలో




ఆరులక్షల రూపాయల నెల్లూరు షాపింగ్ సెంటర్లకు మంత్రి చల్లా సుబ్బరాయుడు 2 వేది పునాదిరాళ్ళు వేశారు. చిత్రంలో ఫలకానికి అటుఇటు మంత్రులు ఆనం వెంకటరెడ్డి, సుబ్బరాయుడు.

ప్రపంచబ్యాంకు పథకంక్రింద ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు
ఈ ట్రాక్టర్లు లభ్యమవుతున్నాయి!

**IMT 533**

ఈ ట్రాక్టరు భారతరైతాంగం అభిమానించే ఎం.ఎఫ్. 1035 వంటిదే!

తొలుత యుగోస్లావియాలో మేసి ఫెర్గూసన్ లైసెన్సుతో తయారుచేయబడిన ఐ. యం. టి. 533 ట్రాక్టరు ప్రపంచ బ్యాంకు పథకంక్రింద మీరు పొందవచ్చును. ఇది ఇండియాలో తయారగుచున్న మేసి ఫెర్గుసన్ 1035 వంటిదే. దీనినే భారత కృషీవలులు తొలియెన్నిక చేస్తున్నారని ఖ్యాతివచ్చింది. ఐ యం టి 533 ట్రాక్టరు మనదేశపు పరిస్థితులకు తగివున్నది. దానికి పెర్కిన్సు నమూనా మూడుసిలిండర్ల డీసెలు ఇంజను వుండి 35 హార్సు పవరు (2000 ఆర్. పి. యం) కలిగియున్నది. అద్వితీయమైన హైడ్రాలిక్ సిస్టం యీ ట్రాక్టరును సమైక్యముచేయుచు పటిష్టమైన వ్యవసాయిక యంత్రముగా రూపొందించబడింది. ఐ. యం. టి. 533 కు ఎం. ఎఫ్. 1035 కు వున్న అన్ని హంగులూవున్నాయి. ఈ రెండు ట్రాక్టర్ల భాగాలు ఒకదానివి ఇంకొకదానికి సరిపడతాయి.




**TAFE**

ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్
పోస్టు బాక్సు నెం. 3302, మద్రాసు

ఇతర వివరములకు
ఎం. జి. బ్రదర్సు ఫోను: 306
పొగతోట - నెల్లూరు.
బ్రాంచి: నాయుడుబిల్డింగ్స్,
చిత్తూరు (ఫోను: 686)

